## కొత్త రేషన్ కార్డుల సర్వే షురూ..

- అంబర్‌పేట సర్కిల్‌లో 2,885 దరఖాస్తులు
- డివిజన్‌కు మూడు టీమ్‌లు ఏర్పాటు
- జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, సివిల్ సప్లయ్‌ల నుంచి ఒక్కొక్కరికీ చోటు



గోల్నాకలో సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

అంబర్‌పేట, జనవరి 16 : కొత్త రేషన్ కార్డుల కోసం సర్వే ప్రారంభమైంది. సివిల్ సప్లయ్ అంబర్‌పేట సర్కిల్ పరిధిలో మొత్తం 2,885 దరఖాస్తులు ఉన్నాయి. వీటి సర్వేను గురువారం ప్రారంభించారు. ఈ నెల 21వ తేదీ వరకు సర్వే కొనసాగనుంది. సర్కిల్ పరిధిలోని హిమాయత్‌నగర్, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్లలో ఈ సర్వే సాగుతున్నది. ప్రతి వార్డులో మూడు టీమ్‌లు ఈ సర్వే చేస్తున్నాయి. ఒక్కో టీమ్‌లో జీహెచ్‌ఎంసీ నుంచి ఒకరు, రెవెన్యూ నుంచి ఒకరు, సివిల్ సప్లయ్ నుంచి ఒకరు చొప్పున సిబ్బంది సర్వేలో పాల్గొంటున్నారని ఏఎస్‌వో దీప్తి తెలిపారు. అయితే దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు పంపిస్తామన్నారు. ముసాయిదా జాబితాను వార్డులో ప్రదర్శించి, చర్చించిన తర్వాత ఆమోదం లభించనుంది. ఆహార భద్రత కార్డులో సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ కొత్త ఆహార భద్రత కార్డులు జారీ చేయనుంది.

## కోవెల రంగనాయక స్వామి క్యాలెండర్



కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ ఫ్లోర్‌మిల్ వద్ద ఉన్న కోవెల రంగనాయక స్వామి ఆలయం నూతన క్యాలెండర్‌ను బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వసంత పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 16

# వేసిన రోడ్లే వేస్తున్నారు

- కమీషన్లకు కక్కుర్తిపడి మంచిగున్న రహదారులనే తవ్వుతున్న వైనం
- రూ. కోట్లల్లో ప్రజాధనం వృథా
- అధికారుల తీరుకు స్థానికుల ఆవేదన
- పట్టించుకోని ఉన్నతాధికారులు



మొఘల్‌పురాలో తవ్విన బాగున్న సిమెంట్ రోడ్డు

చార్మినార్, జనవరి 16 : ఏదైనా పని చేస్తే మన్నికగా, పది కాలాల పాటు ఉండే విధంగా ప్లాన్ చేసుకుంటాం.. పోతే పోయింది, ప్రజా సొమ్మే కదా అన్నట్లు ఉంది కొద్దిమంది అధికారుల వ్యవహార శైలి ఉన్నది. వేసిన రోడ్లే రెండేండ్లకోసారి వేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజాధనం దర్జాగా దోచేస్తున్నారు.

**అవసరం లేకున్నా..**

సీసీ రోడ్లు 20 సంవత్సరాలైనా చెదరకుంటా ఉంటాయనే వేస్తారు. కాని ఇందుకు విరుద్ధంగా చార్మినార్ నిమోజకవర్గంలోని మొఘల్‌పుర డివిజన్‌లో వేసిన సీసీ రోడ్లు అద్దంలా ఉన్నా వాటినే తవ్వి మళ్లీ వేస్తున్నారు. దీంతో స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి అధికారులు ఈ నయాదందాకు తెరలేపారని స్థానికులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.

**వేసిన రెండేండ్లకే తవ్వుతున్నారు..**

రోడ్లు వేసిన ప్రతి రెండేండ్ల కోమారు జీహెచ్‌ఎంసీ అధికారులు రోడ్డు తవ్వి మళ్లీ వేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేండ్ల కాలంలో మూడో మారు రోడ్డు వేయడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు రోడ్డు వేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలలో సమస్యలున్నా పట్టించుకోని అధికారులు అవసరం లేకున్నా రోడ్డు తవ్వి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు తెలిపారు. గతంలో రోడ్లు వేసిన రెండుమార్లు అధికారులు పూర్తిస్థాయిలో సదరు కాంట్రాక్టర్లకు బిల్లు సైతం చెల్లించారు. ప్రస్తుతం మరో మారు రోడ్లు వేయడానికి అప్పటికే వేసిన రోడ్లను తొవ్వకాలు జరిపి ట్రాఫిక్ డైవర్షన్‌ను సైతం కొనసాగిస్తున్నారు.

**ప్రజలకు రెండు రకాల రోడ్లు :** జీహెచ్‌ఎంసీ పరిధిలోని రోడ్లు రెండు రకాలుగా కొనసాగుతున్నాయి. ప్రధాన రోడ్లు, వాహనాలు అధికంగా ప్రయాణించే మార్గాలను ప్రత్యేకంగా సీఎంఆర్‌పీ కింద వాటిని మెయింటెన్ చేస్తున్నారు. ఇతర రోడ్లను స్థానికంగా వినియోగంలోకి కొతీసుకువస్తూ ప్రధాన రోడ్లను అనుసంధానం చేసే క్రమంలో వాటిని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాన రోడ్లను తారు రోడ్లుగా అభివృద్ధి చేస్తూ ప్రయాణమార్గాల్లో ఎక్కడ ఎలాంటి అవాంతరాలు లేకుండా మెరుగు పరుస్తున్నారు.అంతర్గత రోడ్లను సిమెంట్ రోడ్లుగా మారుస్తూ అంతర్గత రహదారులను జీహెచ్‌ఎంసీ అధికారులు అభివృద్ధి చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

**గత ఐదేండ్లలో మూడోసారి..**

ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన అధికారుల తీరుకు చార్మినార్ సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం అధికారుల తీరు భిన్నంగా ఉంది. మొఘల్‌పుర డివిజన్ మొఘల్‌పుర పోలీస్‌స్టేషన్ దాటిన తువాత ప్రొగ్రెసివ్ పాఠశాల క్రాస్ రోడ్డు వరకు ప్రస్తుతం ఉన్న సీసీ రోడ్డును జీహెచ్‌ఎంసీ అధికారులు మరో మారు రోడ్డు వేయడానికి సిద్ధమయ్యారు. గత ఐదేండ్ల లో మూడోసారి ఇంజినీరింగ్ అధికారులు మరోమారు రోడ్డు వేస్తున్నారు. గతంలోనూ సిమెంట్ రోడ్డు వేసిన అధికారులు ప్రస్తుతం వేస్తున్న రోడ్లు సైతం సిమెంట్ రోడ్డునే వేయడానికి టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు. టెండర్‌ను దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ ప్రస్తుతం ఉన్న రోడ్లను పూర్తిగాతవ్వాడు.

**స్పందించని అధికారులు ..**

ఈ విషయమై సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులను వివరణ కోరగా ఈఈ హరికృష్ణ లీవ్‌లో ఉన్నారని, శానిటేషన్ ఇన్‌చార్జ్‌గా, డిప్యూటీ డీఈగా కొనసాగుతున్న శ్రీనివాస్ ఫోన్ వేసినా స్పందించలేదు.

**బాగున్న రోడ్లను ఎవరు తవ్వమన్నారు?**

బాగున్న రోడ్లను రెండేండ్లకు ఓ సారి తవ్వి వేయాల్సినన అవసరం ఏమొచ్చింది. పాడైన రోడ్లను కాదని.. మంచి రోడ్లను ధ్వంసం చేసి రోడ్లు వేయడం ఎందుకు. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలుతీసుకోవాలి. అధికారుల వ్యవహారం ఎవరికి లబ్ధి చేకూర్చడానికో అర్థంకావడం లేదు.

– రాధాకృష్ణ ,
మొఘల్‌పుర డివిజన్ అధ్యక్షుడు

## సినీ హీరో నరేశ్‌కు రేపు పురస్కారం ప్రదానం

రవీంద్రభారతి, జనవరి16 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ శోభన్‌బాబు సేవా సమితి, సీల్‌వెల్ కార్పొరేషన్, శ్రుతిలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు శోభన్‌బాబు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సినీ హీరో డా.నరేశ్‌కు శోభన్‌బాబు సిల్వర్ క్రౌన్ పురస్కారం బహూకరణ కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, శ్రుతిలయ సీఎండీడి బొక్క భీంరెడ్డి, శ్రుతిలయ ప్రధాన కార్యదర్శి గాయని ఆమని ఒక ప్రటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, సినీనటి జయసుధ, హాస్యనటుడు అలీ, శివబాలాజీ, పవిత్ర విచ్చేయనున్నట్లు తెలిపారు. సభకు ముందు గాయని ఆమని బృందంచే 'రాజువయ్యా మహారాజువయ్యా' శోభన్‌బాబు సంగీత విభావరి కార్యక్రమం ఉంటుందని అన్నారు. శోభన్‌బాబు అభిమానులు తరలిరావాలని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

కాచిగూడ, జనవరి 16: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని వీరన్నగుట్ట బస్తీలో కొన్ని రోజులుగా రోడ్డు గుంతలుగా మారింది. స్థానిక ప్రజల ఫిర్యాదుతో గురువారం వీరన్నగుట్టలో పర్యటించి,వెంటనే గుంతల సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని సమస్యలను తీర్చేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

## ఓటరు జాబితాపై.. నాయకులతో సమావేశం




ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన డీసీ మారుతీ దివాకర్

అంబర్‌పేట, జనవరి 16: ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పెషల్ సమ్మరీ ఓటరు జాబితాలో తప్పులు రిపీట్ అవుతూనే ఉన్నాయని, వాటిని సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ పార్టీల నాయకులు డీసీ మారుతీ దివాకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నెల ఆరో తేదీన ప్రకటించిన స్పెషల్ సమ్మరీ ఓటరు జాబితాపై గురువారం జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్మిల్ కార్యాలయంలో డీసీ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. దీనికి ఏడెల్లి అజయ్‌కుమార్(బీజేపీ), ఎం.మహేందర్(సీపీఎం), జె.బాల్‌రాజు, కె.శ్రీహరి(బీఆర్‌ఎస్), మహ్మద్ మోహిన్(ఎంఐఎం) నాయకులు హాజరయ్యారు. ఇందులోఇటీవల ప్రకటించిన ఓటరు జాబితాపై చర్చించారు. అయితే గత కొన్ని పర్యాయాలుగా డెత్ ఓటర్లు, ఇతర ప్రాంతాల ఓటర్లు, వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన ఓటర్ల పై ఫిర్యాదులు ఇచ్చినా సరిచేయలేదని డీసీ దృష్టికి తెచ్చారు. చాలా మంది ఓటర్లు చనిపోయినా వారి డెత్ సర్టిఫికెట్ సమర్పించిన కూడా ఇంకా తొలగించలేదని, అలాగే బాగ్‌అంబర్‌పేట డివిజన్ బూత్ నెంబర్ 41లో సీరియల్ నెంబర్ 433 ఓటరు బాట సింగారం గ్రామానికి చెందినది కాగా, ఇక్కడ ఓటరు జాబితాలో ఇంకా తొలగించలేదన్నారు. ఇదే బూత్‌లో చనిపోయిన ఓటర్లు ఉన్నా వాటిని కూడా తొలగించలేదని, మళ్లీ అవి జాబితాలో వచ్చాయని డీసీ దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి ఘటనలు అంబర్‌పేట నియోజకవర్గంలోని చాలా ప్రాంతాలలో ఉన్నాయని తెలిపారు. వాటిని సవరించాలని కోరారు. దీనికి స్పందించిన డీసీ సమావేశంలో చర్చించిన అంశాలు, డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లు తదితర వాటిని తాము అధికారుల దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. మళ్లీ వాటిని అధికారులతో చర్చించి రిపీట్ కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఏఈఆర్‌ఓలు పి.రవీందర్, బి.రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల చట్టాల అమలుకు కృషి చేయాలి



చట్టాల అమలుపై వివరిస్తున్న విశ్రాంత జడ్జి జాన్సన్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : మానసిక దివ్యాంగులుగా బాధపడుతున్న పిల్లలతోపాటు పెద్దలకు అనువైన చట్టాలను అమలు చేసేందుకు కృషి చేయాలని విశ్రాంత జడ్జి జాన్సన్ స్పష్టం చేశారు. మానసిక దివ్యాంగులకు కావాల్సిన సహాయ సహకారాల్ని అందించాలన్నారు. హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ప్రథమంగా పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, మానసిక దివ్యాంగులకు అందించే సర్టిఫికెట్ల ఆధారంగా కేసులను నమోదు చేయాలని అధికారులకు సూచించాలన్నారు. వారిపట్ల సమాజంలో జరుగుతున్న అన్యాయవాలపై అవగాహన కల్పించాలని అన్నారు. 'మనో న్యాయ్' అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించిందని, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా నేతృత్వంలో ఈ ప్రత్యేక తరగతుల్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం వరకు దివ్యాంగుల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులకు బోధించడం జరుగుతుంది. భవిష్యత్తులో మానసిక దివ్యాంగుల కోసం అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించాలని తెలిపారు.

## సన్మానం



సంక్రాంతి సందర్భంగా సౌదీ అరేబియా, రియాద్ సందర్శించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానిస్తున్న మాసాహ్ నిర్మాణ సంస్థ, రియాద్, సౌదీ అరేబి యాచైర్మన్ మహ్మద్ నయీం,మహ్మద్ అబ్దుల్ బారీ.

– సుల్తాన్‌బజార్, జనవరి 16



ఉద్యోగుల మన్నలను పొంది పదవీ విరమణ చేయడం గొప్ప విషయమని బీఆర్‌ఎస్ నాయకుడు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి అన్నారు. దేవాదాయ, ధర్మదాయ శాఖ హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్, శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం(కొమరవెల్లి)కార్యనిర్వహణాధికారిగా పదవీ విరమణ చేసిన సందర్భంగా ఎ.బాలాజీ దంపతులను నాగేందర్‌బాబ్జి, బబ్లూసింగ్ తదితరులు సన్మానించారు.

– కాచిగూడ, జనవరి 16

## ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి




రేతిబౌలి చౌరస్తా సమీపంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా వాహనదారుడికి గులాబీ ఇచ్చి అభినందిస్తున్న లంగర్‌హౌస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య

మెహిదీపట్నం జనవరి 16 : ట్రాఫిక్ నియమనిబంధలను ప్రతి ఒక్కరూ పాటించాలని లంగర్‌హౌస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య అన్నారు. గురువారం మెహిదీపట్నం రేతిబౌలి చౌరస్తా సమీపంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ పెట్టుకున్న వాహనదారులకు గులాబీలు ఇచ్చి అభినందించారు.

## సాలార్జంగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి



కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ సాలార్జంగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. గురువారం సాలార్జంగ్ కాలనీ వాసులు ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్‌ను కలిసి కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్‌కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 16

## వేర్వేరు రైళ్లల్లో దొంగతనాలు

కాచిగూడ, జనవరి 16: కొంగు రైల్లో బంగారు ఆభరణాలు, దుబాయ్ కరెన్సీని దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. భూపాల్‌కు చెందిన ఉన్నీసా కొంగు రైల్లో కాచిగూడకు వస్తుండగా కాజీపేట రైల్వేస్టేషన్‌లో బ్యాగును చూసుకునేసరికి అందులో 152 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.7 వేల దుబాయ్ కరెన్సీ ఉన్నట్లు. గురువారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని కాజీపేట రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

**కాచిగూడ సూపర్‌ఫాస్ట్ రైల్లో..**

కాచిగూడ సూపర్‌ఫాస్ట్ రైల్లో ప్రయాణికురాలి నగదు, ఫోన్‌లను దొంగిలించారు. కాచిగూడరైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప ప్రకారం.. భూపాల్‌కు చెంది శ్రద్ధగుప్తా కాచిగూడ సూపర్‌ఫాస్ట్ రైల్లో కాచిగూడకు వస్తుండగా ముత్‌కేడ్ రైల్వేస్టేషన్ సమీపంలో ఆమె బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. అందులో రూ.45 వేలు, ఖరీదైన ఫోన్ ఉన్నట్లు తెలిపారు. గురువారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

**అజంతా రైల్లో..**

అజంతా రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, నగదు, ఫోన్‌లను దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. వనస్థలిపురానికి చెందిన జ్యోతి అజంతా రైల్లో కాచిగూడకు వస్తుండగా ధర్మాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఆమె బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. అందులో 2 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.3 వేలు, ఫోన్ ఉన్నట్లు తెలిపారు. గురువారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

**అకోలా రైల్లో..**

అకోలా రైల్లో ప్రయాణికుని ల్యాప్‌ట్యాప్‌ను దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన ఉసామా షాన్‌వాజ్‌ఖాన్ అకోలా రైల్లో కాచిగూడకు వస్తుండగా కాచిగూడ రైల్వేస్టేషన్‌లో బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. అందులో ఖరీదైన ల్యాప్‌ట్యాప్ ఉన్నట్లు తెలిపారు. డిసెంబర్ 21వ తేదీన నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని కాచిగూడ రైల్వేస్టేషన్‌కు బదిలీ చేయగా గురువారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే సీఐ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే 60శాతం పూర్తి



సర్వే తీరును పరిశీలిస్తున్న డీసీ మారుతీ దివాకర్

అంబర్‌పేట, జనవరి 16: ఇందిరమ్మ ఇండ్ల సర్వే అంబర్‌పేట సర్కిల్‌లో ఇంకా కొనసాగుతూనే ఉంది. క్షేత్రస్థాయిలో ఉన్న సర్వేయర్లు వివరాలను సేకరిస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో ప్రతిదీ ఎంట్రీ చేస్తున్నారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 61.50 శాతం సర్వే పూర్తయింది. ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టింది. ఇండ్లకోసం ప్రభుత్వానికి ప్రజాపాలన కార్యక్రమంలో అంబర్‌పేట సర్కిల్‌లో మొత్తం 44,545 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తుల సర్వే సర్కిల్‌లో డిసెంబర్ 21 నుంచి మొదలైంది. మొదట్లో నలుగురే సర్వే చేసేవారు. తర్వాత 80 మందిని సర్వే కోసం ప్రత్యేక యాప్‌ను ఇచ్చి నియమించారు. వారు సర్వే చేస్తున్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు సర్కిల్‌లో 27,393 దరఖాస్తుల సర్వే జరిగింది. అంటే 61.50 శాతం సర్వే పూర్తయింది. వరుసగా సంక్రాంతి సెలవులు రావడంతో సర్వేకు బ్రేక్ పడింది. మళ్లీ గురువారం ఈ సర్వే ప్రారంభమైంది. సర్కిల్‌లోని హిమాయత్‌నగర్ డివిజన్‌లో మొత్తం 4871 దరఖాస్తులు రాగా, 3414 దరఖాస్తుల సర్వే జరిగింది. అంటే 70 శాతం సర్వే పూర్తయింది. కాచిగూడ డివిజన్‌లో మొత్తం దరఖాస్తులు 6,371 దరఖాస్తులకు గానూ 3,334(52.33 శాతం) దరఖాస్తుల సర్వే జరిగింది. నల్లకుంట డివిజన్‌లో 5,982 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 3,291(55.02) దరఖాస్తుల సర్వే పూర్తయింది. గోల్నాక డివిజన్‌కు సంబంధించి మొత్తం 9,126 దరఖాస్తులు రాగా, 5,899(64.64) దరఖాస్తుల సర్వే పూర్తయింది. అంబర్‌పేట డివిజన్‌లో మొత్తం 11,308 దరఖాస్తులు రాగా, 7,613(67.32 శాతం) సర్వే పూర్తయింది. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో మొత్తం 6,887 దరఖాస్తులకు గానూ ఇప్పటి వరకు 3,842(55.79శాతం) దరఖాస్తుల సర్వే పూర్తయింది. ఇందులో అతి తక్కువగా కాచిగూడ డివిజన్‌లో సర్వే జరిగింది. మరో రెండు రోజుల పాటు ఈ సర్వేను కొనసాగింది. ఆదివారంతో పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు ఉన్నారు. డిసెంబర్ 21న సర్వే మొదలైనప్పటి నుంచి ఈ నెల 16వ తేదీ వరకు సంక్రాంతికి మూడు రోజులు వదిలే 24 రోజుల్లో 27,393 దరఖాస్తుల సర్వే పూర్తయింది. ఇంకా 17,152 దరఖాస్తుల సర్వేను పూర్తి చేయాలి. మరో రెండు, మూడు రోజుల్లో ఇన్ని దరఖాస్తుల సర్వే పూర్తవుతుందా? మరి సర్వేను ఎలా చేపడతారనేది కూడా ప్రశ్నార్థకమే.

## అర్హులైన వారికి రేషన్‌కార్డులు



*కవాడిగూడలో రేషన్‌కార్డు దరఖాస్తులను పరిశీలిస్తున్న ముషీరాబాద్ తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్, కిరణ్మయి*

కవాడిగూడ, జనవరి 16: ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అర్హులైవారికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముషీరాబాద్ మండల తహసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్ తెలిపారు. కవాడిగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు సివిల్ సప్లై అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. పౌరసరఫరా శాఖ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో కవాడిగూడలో నిర్వహించిన ఇంటింటి వెరిఫికేషన్‌ను ముషీరాబాద్ తహసీల్దార్ రాణా ప్రతాప్‌సింగ్, రెవెన్యూ అధికారి పద్మ పర్యవేక్షించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ లిస్టులో పేరు రాలేదని ఆందోళనకు గురికావద్దని ఈసేవ, ప్రజాభవన్‌లో మరోమారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వెలగని హైమాస్ట్ లైట్లు.. ఇబ్బందుల్లో స్థానికులు



కాచిగూడ, జనవరి 16 : నల్లకుంట డివిజన్‌లోని గోల్నాక ఖర్కానాలైన్ చౌరస్తా ప్రాంతంలో 25 రోజులుగా హైమాస్ట్ లైట్లు వెలగకపోవడంతో ఖర్కానాలైన్ చుట్టుపక్క ప్రాంతాల్లో అంధకారంగా మారింది. దీంతో రాత్రి వేళల్లో ఖర్కానాలైన్ చౌరస్తా నుంచి ఇందిరానగర్, న్యూ ఇందిరానగర్, పరిసర ప్రాంతాలకు రాక పోకలు సాగించే బాటసారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక ఇరత ప్రాంతాలకు వెళ్లాలంటే జంకుతున్నారు. అనేక మార్లు జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ, ఎలక్ట్రికల్ విభాగం అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి, వాడుకలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

**PUBLIC NOTICE**

General public hereby cautioned that my client Budduluri Samba Siva Rao, S/o. Late Satyanarayana, aged about 54 Years, Occ: Business, R/o. H. No. 1-110/b/82, Raghavendra Colony, Kondapur,Serilingampally, Ranga Reddy-500084, Mob No.9912439876 lost his original Regd. Sale Deed bearing No. 224/1990 dated 11-01-1990 registered at SRO Medchal in respect of property i.e. Plot bearing No. 27, land admeasuring 450 Sq. yards or 376 Sq. meters in survey No. 30 & 31 situated at Nagaram Village, Keesara Mandal under Nagaram Municipality, Medchal-Malkajgiri District which stands in the name of Sri Budduluri Rambabu and Budduluri Samba Siva Rao. My client Sri Budduluri Samba Siva Rao is carrying the said document in polythene bag and while travelling from his residence to Goshamahal via Mallepally on his two wheeler vehicle and after reaching friends cafe, Mallepally, Nampally, he found that his polythene bag was lost from his bike front pouch which consists of his property original document bearing No.224/1990, dated 11-01-1990 registered at SRO Medchal later he found that the original Sale deed bearing No. 224/1990 dated 11-01-1990 registered at SRO Medchal is misplaced on 25-12-2024. My client has given a complaint before Police Habeebnagar and got acknowledgement vide No.HYD/HBN_HYD/100125/00040 on 10-01-2025 from Habeebnagar Police. If any person found the same kindly return back to undersigned.

Hence, the general public, Financial institutions, Banks etc or hereby warned not to entertain or misuse of the said original sale deed by third parties for any collateral/Loan purpose otherwise, and if anybody entertain the same at their own risk and peril may such transactions will not be binding on my client and will be initiate the legal action against such persons transactions if any occurred.

**Sd/- G.N. SATYANARAYANA**
Reg. No. (680/1991)
B.Hari Babu, N.Sudharani, Padma Polirathi
Advocates
Flat No. 101, First Floor, A.S. Raju Nagar Kaman, KPHB Main, Kukatpalty Hyderabad-500072
Cell # 9246100703/9618117703

**IN THE COURT OF HON'BLE III ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT, AT L.B.NAGAR**
**I.A. No. 1042 of 2024**
**IN**
**O.S. No. 1048 of 2015**

**BETWEEN:**
P.Ramakrishna, S/o. P.Pandu, Aged about 46 years, Occ: Agriculture, R/o. H.No.1-7-3, Rajendranagar, R.R. District.
...Petitioner /Third Party
**AND**
1. Mohd. Abdul Waheed Khan, S/o. Late Mohd. Abdul Kareem Khan, Aged about 49 years, Occ: Business, R/o. H.No. 20-7-242/2, Kazipura, Hyderabad.
2. Mohd. Abdul Mujeeb Khan, S/o. Late Mohd. Abdul Kareem Khan, Aged about 45 years, Occ: Business, H.No. 20-07-242/2, Kazipura, Hyderabad.
3. Smt. Faheem Jahan, W/o. Mohd. Maqdoom Hussain, D/o. Late Mohd. Abdul Kareem Khan, Aged about 57 years, Occ: Housewife.
4. Smt. Shabana Saleema Jahan, W/o. Abdul Hafeez Khan, D/o. Late Mohd. Abdul Kareem Khan, Aged about 40 years, Occ: Housewife, R/o. H.No. 19-24/28, Kazipura, Hyderabad.
5. Smt. Nasreen Jahan, W/o. Mohd. Maqdoom Hussain, D/o. Late Mohd. Abdul Kareem Khan, Aged about 47 years, Occ: Housewife, R/o. H.No. 19-24/28, Kazipura, Hyderabad.
6. Smt. Shahnaz Jahan, W/o. Mohd. Hameed Ali, D/o. Late Mohd. Abdul Kareem Khan, Aged about 55 years, Occ: House wife, R/o.H.No.19-24/28, Kazipura, Hyderabad.
7. Smt. Parveen Jahan, W/o. Syed Habeebullah, D/o. Late Mohd. Abdul Kareem Khan, Aged about 41 years, Occ: Housewife, R/o. 19-3-374, Jahanuma, Hyderabad.
8. Sri Mohd. Ankoosh, S/o. Late Ali Mohammed, Aged about 72 years, Occ: Business, R/o. H.No. 17-1-389/1-502, Sai Krishna Kuteer, Saidabad, Hyderabad (Dist).

...Respondents/
Defendant Nos. 2 to 6, 8, 9, 14

Please take notice that the above petition filed under Sec. 151 (seeking setting aside compromise decree) in the above suit and the above I.A. is posted on **27-01-2025** at 10.30 A.M. for your appearance. Therefore, you are hereby directed to appear in person or through pleader failing which you will be set exparte.

BY ORDER OF THE COURT
**K.K.WAGHRAY, ALTAF-UR-REHMAN, SHASHANK GOEL, Advocates**
**Counsel for Petitioners**
H.No. 6-3-596/63/A/1, Naveen Nagar Colony, Road No. 1, Banjara Hills, Hyderabad-500 004, **Ph: 9848027119.**